తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారవ
16 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 153
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఆదివాసి మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

పట్నా,తరంగాలు)
దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి -మిగతా 2 లో






## గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం

- అచ్చిరాని పాలనలో 30 సంవత్సరాలు వెనక్కుపోయాం
- రూ. 30 వేల కోట్లు ఇసుక దోపిడీ చేశారు
- అధికారులను మార్చిమార్చి సమయాన్ని వృథా చేశారు
- ఏపీ సీఎం నారా చంద్రబాబు


అమరావతి,తరంగాలు)
ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు మహా ఉద్యమంలా మునుపెన్నడూ చూడాని చైతన్యంతో ఓట్లు వేశారన్నారు. -మిగతా 2 లో



## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

- కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు
- విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుకునే ప్రభుత్వం
- లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్

సంగారెడ్డి,
కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ -మిగతా 2 లో




## పతంజలికి యజమాని నేను కాదు..

- ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదే
- రామ్‌దేవ్ బాబా కీలక ప్రకటన

న్యూఢిల్లీ,
పతంజలి యాజమాన్యానికి సంబంధించి యోగా గురువు బాబా రామ్‌దేవ్ పెద్ద విషయం చెప్పారు. లక్షల కోట్ల రూపాయల ఆస్తులకు తాను గానీ, ఆచార్య బాలకృష్ణకు గానీ యజమాని కాదని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. హరిద్వార్‌లోని పతంజలి యోగపీఠ్‌లో స్టైక్లింగ్ చేస్తున్న ఆయన కంపెనీ యాజమాన్య -మిగతా 2 లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే



- కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం
- కేసీఆర్ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బీజేపీ నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, తరంగాలు)
మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు -మిగతా 2 లో



## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన నగరాల్లో రెండోస్థానం

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వాయు నాణ్యత అత్యంత దారుణంగా క్షీణించింది. మూడవ రోజు వరుసగా సీవియర్ కేటగిరీ నమోదు చేసింది. ప్రపంచంలో అత్యంత కలుషితమైన రెండవ నగరంగా ఢిల్లీ నిలిచింది. ఢిల్లీలో ఇవాళ ఉదయం ఏడు గంటలకు ఎయిర్ -మిగతా 2 లో

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

- బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు
- ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం



భైంసా, తరంగాలు)
నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి -మిగతా 2 లో

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం



- ఉల్లికి సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ
- పత్తికి మద్దతు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటాం
- మహా రైతులతో వీడియో కాల్‌లో' రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా పథకాలు రచిస్తూ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సైతం మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర రైతులతో వీడియో కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను -మిగతా 2 లో

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

- దేశ రాజధాని ఢిల్లీలో కౌన్సిల్ భేటీ
- 2025-26 బడ్జెట్‌పై చర్చించే అవకాశం




న్యూఢిల్లీ, తరంగాలు)
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఆదివాసి మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

(మొదటి తరువాయి)

గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్మువే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్య్ర పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

# గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం

(మొదటి తరువాయి)

13.5శాతం గ్రోత్ గతంలో సాధించామని తెలిపారు. "2019లో ఒక్కఛాన్స్ అనేమాట చెప్పి అధికారంలోకి వచ్చారు.. నాకు నాలుగు అయిదు నెలలు పట్టింది. జరిగింది చూస్తే అనుకున్న దానికన్నా ఎక్కువ విధ్వంసం జరిగింది" అని తెలిపారు. జీవోలు పెట్టలేదని, సీఏజీకి కూడా లెక్కలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విభజన కన్నా ఈ అయిదు సంవత్సరాలు ఎక్కువ విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని చెప్పారు. అసమర్థ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారని విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని.. దీంతో డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7. 25 పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కరెంట్ కొన్నారన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఇసుకపైనా వ్యాపారం చేశారని.. దోపిడీ చేశారని ఆరోపించారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోపిడీ చేశారన్నారు. మద్యంలో ఇలా కూడా చేయొచ్చు అని మొదటి సారి చూశానన్నారు. వీళ్లదే మ్యానుఫ్యాక్చరింగ్, వీరే రవాణా, వీరే అమ్మారన్నారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లేదని.. సాయంత్రానికి ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు రావాలన్నారు. మొన్నటి వరకూ సైకో బ్రాండ్ దొరికిందని... ఇప్పుడు అన్ని దొరుకుతున్నాయనిసీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. 1994 ఆర్థిక మంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30 ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటే

(మొదటి తరువాయి)

ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదుని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ మొఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు

# బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

(మొదటి తరువాయి)

ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు. దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే.. తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట.

## పతంజలికి యజమాని నేను కాదు..

(మొదటి తరువాయి)

హక్కులకు సంబంధించిన మొత్తం విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదేనని, వారే లబ్ధిదారులని అన్నారు. పతంజలి ఆస్తులపై కూడా కొందరికి చెడు చూపు ఉందన్నారు. స్వదేశీ కంపెనీ ప్రయాణం గురించి.. దాని సామ్రాజ్యం గురించి కూడా వివరించారు.లక్షల కోట్ల విలువైన ఈ పతంజలి సామ్రాజ్యం మొత్తం, ఇంత పెద్ద ఆచారం ఎలా వచ్చిందో, దాని యజమాని ఎవరు అని ప్రజల దృష్టిలో ఉందని రామ్‌దేవ్ అన్నారు. నిరామయం, యోగా గ్రామ్, పతంజలి యోగపీఠ్, పతంజలి గురుకులం, పతంజలి వెల్‌నెస్, యూనివర్సిటీ మొదలైన వందలాది సేవా సంస్థలను తాము నడుపుతున్నట్లు గుర్తుచేశారు. ఈ పనులతో పాటు, తాము ఈ ప్రచారాన్ని చాలా దూరం తీసుకెళ్లామని చెప్పారు. నేడు మనం దేశం మొత్తం మీద 100కి పైగా పెద్ద సంస్థలను స్థాపించినట్లు తెలిపారు. క్యాపిటల్ మార్కెట్‌లో దీని మొత్తం వాల్యుయేషన్ రూ. లక్ష కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని వెల్లడించారు.మన యోగా గురువు సోదర సోదరీమణులు లక్షకు పైగా చోట్ల యోగాను ముందుకు తీసుకెళ్తున్నారని బాబా రామ్‌దేవ్ అన్నారు. ఇందులో ఇక్కడ కనీసం 10 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లా స్థాయిలో 20-25 లక్షల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. నేడు కనీసం 25 లక్షలకు పైగా సీనియర్ యోగా ఉపాధ్యాయులు తమతో కలిసి సేవ చేస్తున్నారన్నారు. విద్యా బానిసత్వం, ఆర్థిక సైద్ధాంతిక బానిసత్వం నుంచి విముక్తి పొందడానికి తాము ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

(మొదటి తరువాయి)

క్వాలిటీ ఇండెక్స్ 498గా నమోదు అయ్యింది. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఎయిర్ క్వాలిటీ 770గా రికార్డు అయ్యింది. ఢిల్లీలోని జహంగిర్‌పురి, బవానా, వాజిర్పుర్, రోహిణి, పంజాబీ బాగ్ ప్రాంతాల్లో అత్యధిక స్థాయిలో కాలుష్యం నమోదు అయ్యింది. ఢిల్లీలోని పాలమ్, సఫ్దార్‌జంగ్‌లో 500ఎం, 400ఎం విజిబులిటీ నమోదు అయ్యింది. ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో.. ఆ రాష్ట్ర సీఎం ఆతిషి ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. ప్రైమరీ స్కూళ్ల పిల్లలకు క్లాసులు ఆన్‌లైన్‌లోనే కొనసాగనున్నట్లు ఆమె తెలిపారు. మరో వైపు విజిబులిటీ సరిగా లేని కారణంగా విమానాలు, రైళ్ల రాకపోకలకు జాప్యం ఏర్పడుతోంది.

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

(మొదటి తరువాయి)

స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా%ొ% రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

(మొదటి తరువాయి)

ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే సిఫార్సులను ఆర్థికమంత్రిశాఖ స్వీకరించనుంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సహా ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్‌లో ఏపీకి భారీ ఆర్థిక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. ఈసారి కూడా ఏదొక సాయం చేయొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో తెలుగు దేశం పార్టీ కీలక రోల్ పోషిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత దక్కొచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 21న జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్‌తో పాటు పలు కీలక సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. ఆరోగ్యం, బీమాపై జీఎస్టీ మినహాయింపుపై నిర్ణయం తీసుకునే ఛాన్సుంది. అలాగే సాధార వస్తువులపై కూడా పన్ను రేట్ల హేతుబద్ధీకరణను పరిగణించవచ్చని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రుల ప్యానెల్ నుంచి వచ్చే సిఫార్సుల ఆధారంగా రేట్లను 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించవచ్చని సమాచారం.గత బడ్జెట్‌లో బీహార్, ఏపీకే కేంద్రం ప్రాధాన్యత ఇచ్చిందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. మిత్రులను మచ్చిక చేసుకునేందుకు మిగతా రాష్ట్రాలను పట్టించుకోలేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. 2025లో ప్రకటించబోయే బడ్జెట్‌లోనైనా ఏవైనా మెరుపులు ఉంటాయేమో చూడాలి.

## సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీకి చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ ఎన్నికల్లో గెలిపిస్తే పలు హామీలు అమలు చేస్తామని వారికి చెప్పారు. వచ్చే డబ్బులతో తమ బిడ్డలను ఏం చదివిస్తామో.. ఏం తిండి పెడతామో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర రైతుల కోసం మహావికాస్ అఘాడీ కూటమి చారిత్రాత్మక అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సోయాబీన్ కు క్వింటాలుకు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తామని చెప్పారు. ఉల్లికి కూడా సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పత్తికి కూడా మద్దతు ధర ఇచ్చి ఆ రైతులను సైతం ఆదుకుంటామని చెప్పారు. గత మూడు ఎన్నికలలో సోయాబీన్ కు రూ.6వేల రూపాయలు ఎంఎస్పీ ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసిందని చెప్పారు. కానీ నేటికీ రైతులు తమ రక్తం, చెమటతో పండించిన సోయాబీన్ కు రూ.3వేల నుండి రూ.4వేల రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు

# వృద్ధాశ్రమంలో ఘనంగా శివరామన్న జన్మదిన వేడుకలు





-వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన
-వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్...



**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 15(తరంగాలు)**

హన్మకొండలోని సహృదయ వృద్ధాశ్రమంతో పాటు పలివేల్పుల లోని లార్డు వృద్ధాశ్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు అందజేసి,ఎంతో ఆప్యాయంగా వృద్ధులకు భోజనాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంక హరిబాబు, రుగ్వేద్ రెడ్డి,కర్ర హరీష్ రెడ్డి, శశికాంత్,చిర్ర రాము,గడ్డం అరుణ్-వరుణ్,చల్లా సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన





-హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య,డాక్టర్ సత్య శారదా,సిపి అంబర్ కిషోర్ ఝూ...



**వరంగల్ ప్రతినిధి,నవంబర్15(తరంగాలు)**

ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య,డాక్టర్ సత్య శారదా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు.హెలికాప్టర్ దిగనున్న ఆర్ట్స్ కళాశాల మైదానంతో పాటు బాలసముద్రంలోని కాళోజీ కళా క్షేత్రం,కాజీపేట ఆర్వోబీ ని కలెక్టర్లు,పోలీస్ కమిషనర్, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ పరిశీలించారు.సీఎం పర్యటన రూట్ మ్యాప్ ను పరిశీలించారు.పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం,అభివృద్ధి పనుల సమీక్ష,తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ, కుడా,రెవెన్యూ,మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో ఓ హిజ్రా ఘరానా మోసం

-దోష నివారణ చర్యలంటూ 55 లక్షలకు కుచ్చుటోపీ




**జనగామ బ్యూరో, నవంబర్ 15(తరంగాలు):**

శాస్త్రసాంకేతికంగా ప్రపంచం మొత్తం ముందుకు వెళుంటే భారతదేశం మాత్రం మూఢనమ్మకాల్లో ముందు స్థానం లో ఉంది. జనగామ జిల్లా కేంద్రంలో ఓ హిజ్రా ఓ కుటుంబాన్ని మూఢ నమ్మకాల పేరుతో బోల్తా కొట్టించి,ఇంట్లో ఉన్న దోషాన్ని తొలగిస్తానని, మీకు ఉన్న కష్టాలు తొలగుతాయాని నమ్మబలికి దోష నివారణచర్యల పేరుతో పూజలు చేసి,విడతల వారిగా 55 లక్షలు రూపాయలు కాజేశాడు.తమ కష్టాలు తీరక ఫోగ తమ ఇంట్లో ఎలాంటి మార్పు రాలేదని కుటుంబం గ్రహించింది.దీంతో మోసపోయామని,హిజ్రా చేసిన నివారణ ఉత్తుతి డ్రామా అని గ్రహించిన బాధిత కుటుంబం ఆ హిజ్రా నుపట్టుకొని నిలదీయగా తన గురువు దగ్గరకు వెళ్లేస్తానని నమ్మబలికీ ఉడాయించాడు.55 లక్షల విషయమై హిజ్రాకు ఫోన్ చేస్తే, లిఫ్ట్ చెయ్యడం లేదని మోసపోయామని బాధితులు వాపోయారు.జరిగిన సంఘటనతో తేరుకున్న బాధిత కుటుంబం జనగామ పోలీస్ స్టేషన్ లో హిజ్రాపై పిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి జనగామ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్యను సన్మానించిన

తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్15(తరంగాలు )**

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించిన నరుకుడు వెంకటయ్యను తన నివాసంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం మార్కెట్ చైర్మన్ వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,జిల్లా కన్వీనర్ తాటికయాల వివేకానంద జిల్లా కో కన్వీనర్ జంగలి భాస్కర్, మండల కన్వీనర్ మంద అమరేందర్,నాయకులు చింత మురళి,దుప్పెల్లి రమేష్, తుమ్మల రాజులు పాల్గొన్నారు.

# శ్రీ చాముండేశ్వరి పుణ్యక్షేత్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు...



**జోగిపేట, నవంబర్ 15(తరంగాలు)**

జోగిపేట పట్టణంలోని ప్రసిద్ధి గాంచిన శ్రీ చాముండేశ్వరి పుణ్యక్షేత్రంలో కార్తీక పూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు ముట్టించి వాళ్లకు మంచి జరగాలని అమ్మవారి కృప తమపై ఉండాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

# పారా మెడికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ బ్యూరో, నవంబర్ 15(తరంగాలు ):**

తెలంగాణ పారా మెడికల్ బోర్డు సెక్రటరీ నోటిఫికేషన్ అనుగుణంగా జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సు (రెండేళ్ళు), డిప్లొమా ఇన్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ కోర్సు (రెండేళ్ళ)కు గాను అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.
ఆయా కోర్సులకు బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తుల సమర్పనకు ఈ నెల 20న చివరితేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్ సైట్ లో www.gmcjangaon.org సంప్రదించాలని సూచించారు.

# స్టెనో/టైపిస్ట్ పోస్ట్ కు దరఖాస్తుల స్వీకరణ

జనగామ బ్యూరో, నవంబర్15 (తరంగాలు):

జనగామ జిల్లా కోర్టులో స్టెనో / టైపిస్ట్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. జిల్లా కోర్టులో జనరల్ కేటగిరీలో స్టెనో కం టైపిస్టు పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.ఈ పోస్టుకు అర్హతలుగా డిగ్రీ ఆర్ట్స్ లేక సైన్స్ లేక కామర్స్ లేక లా చేసి ఉండాలన్నారు. 2024 సెప్టెంబరు ఒకటవ తేదీ నాటికి 34 సంవత్సరంల లోపు వయసు కలిగి ఉండాలని, అదేవిధంగా సాంకేతిక విద్యార్థులుగా షార్ట్ హ్యాండ్ లో, టైపు రైటింగ్ లోను, దాంతో పాటుగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు వెబ్ సైట్ ను పరిశీలించాలని, దరఖాస్తులు అందించేందుకు ఈనెల 20వ తేదీ చివరి తేదీగా పేర్కొంటూ, దరఖాస్తులు త్వరితగతిన పోస్ట్ ద్వారా గాని కొరియర్ ద్వారా గాని చైర్మన్, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు, జనగామ. చిరునామాతో అందించాలన్నారు.

## మాధవరాయ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాధపూర్ గ్రామా సమీపంలో మాధవరాయ కొండపైన శ్రీ మాధవరాయ స్వామి కళ్యాణ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధపూర్ గ్రామస్థులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘనంగా స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శాలువాతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సన్మానించారు.

## అయ్యప్పస్వామి కొండపైన అన్నదాన కార్యక్రమం

-ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అయ్యప్ప స్వామి కొండపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల దీక్ష చేయనున్న అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమన్నీ ప్రారంభించారు.

## కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని సైదాపూర్ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

-నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ వీరభద్రస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎడవెల్లి మీనమ్మ అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది.వారి కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5,000/వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెలివేర్తి గ్రామ ప్రజలు,యువత, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ రాజయ్య నిరాధారమైన ఆరోపణ చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు

-కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ రెడ్డి, మారుజోడు రాంబాబు



**రఘునాథపల్లి,నవంబర్15, (తరంగాలు)**
అనునిత్యం ప్రజా సంక్షేమ కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని జనగామ జిల్లాల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరి సమావేశంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ దేవాదుల సృష్టికర్త, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన కడియం శ్రీహరి అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి వచ్చి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న పనితీరు చూసి ఓర్వలేకనే చిలిపి రాజయ్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో గల ఇనుప రాత్రి గుట్టలను కాంగ్రెస్ స్థానిక నాయకులతో కలిసి కడియం శ్రీహరి తన అల్లుడు కాచేయాలని చూస్తున్నాడని ఆరోపణలు చేయడం రాజయ్య వివేకానికి నిదర్శనం అన్నారు. నిజం నిప్పులాంటిదాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అధికారంలో ఉన్నప్పుడు రాజయ్య ఎస్సీ సామాజిక వర్గం నుండి రిజర్వేషన్ ద్వారా ఎమ్మెల్యే అయినప్పటికీ దళిత బంధు అందించడంలో దళితుల నుండి లక్షన్నర నుండి రెండు లక్షల వరకు లంచం తీసుకున్న నీ చరిత్రను కప్పిపుచ్చు కోవడానికే ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై విమర్శలు చేస్తుడని రాంబాబు ఆరోపించారు. రాజయ్య తస్మా జాగ్రత్త తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి అని చెప్పుకున్న నువ్వు తెలంగాణ రాష్ట్రంలో బర్తరఫ్ అయిన తొలి ఉపముఖ్యమంత్రి నువ్వే అలాంటి నువ్వు కడియం శ్రీహరి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. గుట్టలు ఆక్రమించినట్టు ఆధారాలు ఉంటే ప్రజాక్షేత్రం లోకి వచ్చి బహిరంగంగా బయట పెట్టాలని దీనికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని దమ్ము ధైర్యం ఉంటే చర్చకు సిద్ధమా అని రాంబాబు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల నరేందర్ , జిల్లా యువజన నాయకులు లోనే శ్రావణ్ కుమార్ ,జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి భాష్మియా, పిఎసిఎస్ డైరెక్టర్ కవటి భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ తోటకూరి రమేష్, బంధ కుమార్, లింగాల కరుణాకర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, మల్లేష్, బెజ్జంకి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు కడారి రవి, మాజీ సర్పంచులు గడ్డమీ కిరణ్ గౌడ్, ఆరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్, బక్క యాదగిరి కడియం యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్ పాల్గొన్నారు...

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు.

-కార్యదర్శి షర్మిల పిస మొబిలైజర్ పద్మ



**పినపాక ఆర్ సి /తరంగాలు**
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం, గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చుంచుపల్లి మండల ఎంపీ ఓ సత్యనారాయణ సూచనలతో సెక్రటరీ షర్మిల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. సెక్రటరీ షర్మిల అధ్యక్షతన పీసా యాక్ట్ పంచాయతీ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్ ఏరియా పిసా మొబిలైజర్ పద్మ అమరజీవి ఆటవి జాతుల స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించింది. ఈ సందర్భంగా బిర్సా సాధించిన హక్కుల గురించి గ్రామ సభకు వచ్చిన వారికి వివరిస్తూ బిర్సా ముండా (1875 -1900) బిర్సా భగవాన్ భారతీయ అటవీ జాతుల స్వతంత్ర సమరయోధుడు జానపద నాయకుడు ఇతడు ముండా జాతికి చెందినవాడు,19 వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, జార?ండ్ అటవీ ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటిష్ ర్ల పై యుద్ధం ప్రకటించాడు, తద్వారా భారత స్వతంత్రోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు, ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటు లోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరించబడిన ఏకైక జాతుల నాయకుడు బిర్సా ముండా, బ్రిటిష్ వాళ్ళ సవాదులపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతోప్రస్తావిస్తారు, పాతికేళ్లు కూడా నిండకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఇతని ఘనత మరింత ఉత్కృష్టమైనది, అనంతరం ఈ కార్యక్రమంలో స్వచ్ఛమైన భారతదేశం కోసం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ షర్మిల ప్రతిజ్ఞ చేయడం జరిగినది. తధానంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివాసి బిడ్డలను సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొంతర బోయిన శ్రీనివాస్ తెలంగాణ క్రాంతి ఇబ్రహీం మాజీ వార్డు నెంబర్ కాంతమ్మ ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు అంగన్వాడీలు గ్రామ పెద్దలు , ఆశా వర్కర్ , పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# కార్తీక పౌర్ణమినాడు త్రిలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలోని “శ్రీ శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి” వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఇంచార్జ్ క్యామ మల్లేష్,మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ తాజామాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు పూర్ణకుంభ స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుబ్బారు బీరు మల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, పీర్జాదిగూడ కార్పొరేటర్ కొడే పోచయ్య,మాజీ ఎంపీటీసీ సామల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ కంచి మల్లయ్య,నాయకులు పుట్ట వీరేష్ యాదవ్,ఓరుగంటి రమేష్ గౌడ్, పండుగ కిరణ్,గుల్లని రాజు,గంజి సందీప్ నేత,రాంపల్లి అరుణ్ కుమార్,ఓరుగంటి వేణు,జనగాం మహేశ్,ఎస్ కే యాకూబ్,రాంపల్లి రమాదేవి, రాంపల్లి నాగరాజు,బీట్కూరి లక్ష్మణ్,ఉడుత రాజు,బీట్కూరి మహేష్ ,ఎస్ కే షరీఫ్,భీమునూరి భాస్కర్,రాంపల్లి అనిల్,ఎస్ కే బషీర్,బీట్కూరి బిక్షపతి,రాంపల్లి అజయ్,పల్లెపాటి సాయికుమార్, గుండె గళ్ళ రాజు,గుండె శ్రీనివాస్, గుండె శివ,కూతాడి సురేష్,నీల భరత్ ,దండబోయిన బాలరాజు యాదవ్,జి శ్రీశైలం,



నాగారం నరేష్,కట్కూరి నరేష్ గౌడ్, ప్రేమ్, వివిధ గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్న చంటి ముదిరాజ్




**హైదరాబాద్,నవంబర్15(తరంగాలు):** రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు మరియు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డ్ పొందారు.చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.చంటి ముదిరాజ్ చేస్తున్న సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ,సామాజిక సేవకు గుర్తించిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ విశ్లేషించి గౌరవప్రదంగా భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా హైదరాబాదులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు భారతీయ స్ఫూర్తి సేవారత్న నేషనల్ అవార్డు అందించారు. సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విద్యార్థులకు విద్య పరంగా, ప్రజలకు,మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు.ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి భారతీయ స్ఫూర్తి సేవరత్న నేషనల్ అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ అవార్డు పొందడం పట్ల అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్,ఆర్టీఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి,గంగా రజినీ ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిన ఎస్ఆర్ డీజీ విద్యార్థిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 15(తరంగాలు)** మధ్యప్రదేశ్ లో ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకు జరిగిన 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీల్లో అండర్-14 విభాగంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ డీజీ పాఠశాల విద్యార్థిని జూనేర కుల్సుమ్ బంగారు పతకం సాధించింది. నల్లగొండ జిల్లాకు జాతీయ స్థాయి బంగారు పతకం సాధించిన మొట్టమొదటి బాలిక జూనేరా కూల్సుమ్. జూనెర కుల్సుమ్ బంగారు పథకం సాధించడం పై నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఎంతో అభినందించడం జరిగింది. వారితో పాటు ఎస్ఆర్ డీజీ సంస్థ యొక్క డైరెక్టర్ సంతోష్ రెడ్డి, చీఫ్ జోనల్ మనోజ్,శ్రీధర్, డీజీఎం జి.లక్ష్మణ్ రావు, జోనల్ ఇంచార్జ్ సురేష్, జోనల్ అకౌంటెంట్ క్రాంతి, ప్రిన్సిపల్ జానీ, ఉపాధ్యాయులు మరియు కోచ్ యూనుస్ కమాల్ అభినందించారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన నిరుపేద విద్యార్థి బండ బంగారి

**-గ్రూప్-4లో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం**

**రఘునాథపల్లి,నవంబర్15(తరంగాలు)** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు గ్రూప్-4లో ఉద్యోగం సాధించాడు. కోడూరు గ్రామానికి చెందిన బండ భాగ్యమ్మ నర్సయ్య దంపతులకు ముగ్గురు కుమారులు కాగా చిన్న కుమారుడు బండ బంగారి జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. బండ బంగారి ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

**-విద్యాభ్యాసం...**

బండ బంగారి మొదటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం కొనసాగించారు. ప్రాథమిక విద్యను గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో 1నుండి 7వ తరగతి వరకు చదివారు. అలాగే 8నుండి 10వ తరగతి వరకు లింగాలఘనపూర్ మండలం చీటూరు గ్రామంలో హైస్కూల్ విద్యను పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ జనగామలోని సాహితి జూనియర్ కళాశాలలో ఎంపీసీ పూర్తి చేసి జనగామలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.



**-తల్లిదండ్రుల కష్టమే.. ప్రభుత్వ ఉద్యోగం సాధించాను**
**-బండ బంగారి..**

తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి చలించి పోయిన తాను ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని గట్టి పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. చదువు పేదరిక అడ్డుకాదని.. ప్రతి ఒక్కరు చదువుకోవాలని అన్నారు.



**-చాలా సంతోషం...**
**తల్లిదండ్రులు భాగ్యమ్మ -నర్సయ్య**

తాము పడుతున్న కష్టాలు తమ కుమారులు పడవద్దని తాము నిత్యం కూలి పనులు చేసుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివించామని.. తమ కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# చిన్నారి నిహారిక అయ్యప్ప మాల ధారణం

**-మాల ధారణం.... నియమాల తోరణం**



**కేసముద్రం, నవంబర్ 15, (తరంగాలు):** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పండగ విశిష్టతగల వేళ విశేషం కావడంతో కార్తీక పౌర్ణమి పండగ రోజున అయ్యప్ప స్వామి మాల ధారణలు వేసుకోవడం విశేష వంతమైన రోజు ఈ కార్తీక పౌర్ణమి రోజున కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర ఆలయంలో అయ్యప్ప స్వామి మాల ధారణలు అంగరంగ వైభవంగా జరగగా ఈ మాలాధారణ కార్యక్రమంలో గురు స్వామి గంధ సిరి యా కాంబరం తన చిన్న కూతురు అయినటువంటి చిన్నారి నిహారిక కన్య స్వామి మాల ధారణ చేసి స్వామి అయ్యప్ప స్వామి మీద తనకున్న భక్తి భావాన్ని చాటి భక్తులందరినీ ఆకట్టుకుంది,కార్తీక పౌర్ణమి రోజు మాలాధారణ చేసిన స్వాములు 41 రోజు చాలా కఠినమైన నియమాలతో మండల పూజకు ఇరుములతో స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి స్వామి విష్ణు నారాయణ పొట్టి గుండెల యాదగిరి స్వామి మొగిలి స్వామి గంగాపురం వెంకన్న స్వామి లింగాల రవి స్వామి గంధసిరి విజేందర్ స్వామి చీర రామకృష్ణ స్వామి సింగని మల్లేశం స్వామి కన్న స్వాములు గంధ సిరి నిహారిక స్వామి రాము లక్ష్మణ్ బబ్బురు రవి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**-రాయినిపాలెంలో కరపత్రాలు విడుదల**



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 15(తరంగాలు)** ఇడిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని రాయనిపాలెంలో మహాసభల కరపత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ రెండో తేదీన భారీ మహా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. మాహ సభలో జయప్రదం చేయాలన్నారు. అన్ని రకాల వడ్లకు ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిల్లులు, వ్యాపారులు కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి బోనస్ ఇవ్వాలని కోరారు. మిల్లుల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఆపార్టీ మండల కమిటి సభ్యులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, గ్రామ కార్యదర్శి కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, నిమ్మల వెంకన్న, చిలకల వెంకన్న, పొలగాని లక్షయ్య, రావు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవి ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..

**-ఆకాశదీపం,జ్వాల తోరణం లో పాల్గొన్న మహిళలు**



**మిర్యాలగూడ ఆర్సీ ,నవంబర్ 15 (తరంగాలు)** మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ లో గల కనకదుర్గమ్మ దేవి దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను దేవాలయ అధ్యక్షుడు కొమ్మన పట్టాభిరామ్ అధ్యక్షతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆకాశ దీపాన్ని వెలిగించిన అనంతరం పాపాలను హరించే శివ మహిమగల తోరణంను మహిళలందరూ కలిసి ఆవు నెయ్యితో జ్వాల తోరణం వెలిగించారు. అనంతరం మహిళలు భక్తులు జ్వాల తోరణం గుండా బయటికి వెళ్తూ సర్వ పాపాలను హరించవేయాలని శివ స్తోత్రం తో మహిళలందరూ పాల్గొన్నారు.అనంతరం మహిళలందరూ భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి దేవుని ప్రసాద తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పూజారి సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవి మరి అభిమల్ల నరసయ్య, సత్యనారాయణ,యాదగిరి, రవీంద్ర చారి,వెంకటేష్ గౌడ్, ఎల్లా చారి,మల్లయ్య, మహిళలు బాలయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ(జాయింట్ యాక్షన్ కమిటీ) హన్మకొండ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుడిమళ్ళ రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు హన్మకొండ ఏకశిలా పార్కు నందు జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా బరిగెల కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శిగా బండారి శ్రీకాంత్,వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఆమంచ ప్రశాంత్,ప్రధాన కార్యదర్శిగా పెసర శివశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వీరు రెండు సంవత్సరాలు పదవి కాలంలో కొనసాగుతారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆడెపు వెంకన్న,సిరికొండ సదానందం,ఆవుల నవీన్ కుమార్,మస్కే కరుణాకర్,పత్తి నర్సయ్య,ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

# బేస్ బాల్ కు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక





**కేసముద్రం,నవంబర్ 15, తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్ 17 జేఎన్ఎస్ హనుమకొండ నుండి సెలక్షన్ జరిగి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఈ నెల 16 నుండి 18 వరకు నిర్మల జరిగే బేస్ బాల్ పోటీలకు మన విద్యార్థులు వెళ్లడం అభినందనీయం ప్రిన్సిపాల్ నవీన్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేస్తూ మంచి విజయం సాధించి ఉన్నత శిఖరాలు నిర్వహించాలని అన్నారు

# ఎమ్మార్పీఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



**తరంగాలు/ నడికూడ**
నడికూడ మండలం సర్వపూర్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక మందకృష్ణ మాదిగా పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని గ్రామ గ్రామాన వివరిస్తూ మాదిగల ఆత్మ గౌరవ ప్రతీక ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాలయాపన చేస్తూ మాదిగల మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ త్రీ, గ్రూప్ ఫోర్త్, ఉద్యోగ నియామకాల భర్తీ వర్గీకరణ అనంతరమే ప్రకటించాలని ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు. అనంతరం నడికుడ మండలం సర్వాపూర్ గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా దండు సిద్ధార్థ, ఉపాధ్యక్షుడిగా దొమ్మాటి రమేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దండు రాజశేఖర మాదిగ, కార్యదర్శిగా దండు బాబు మాదిగ, ప్రచార కార్యదర్శిగా దండు చందు మాదిగ, గౌరవ సలహాదారులుగా దండు మొగిలి మాదిగ, దండు సురేష్ మాదిగ, దండు సుధాకర్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన రాష్ట్ర స్థాయి బృందం...




**నల్గొండ ఆర్సీ, నవంబర్15(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తీరును రాష్ట్ర స్థాయి బృందం నల్గొండ జిల్లాలో పర్యటించి, పరిశీలించారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి బృందం అధ్యక్షులు రవిచంద్ర నాయకత్వంలో ఈ బృందం ముందుగా దేవరకొండ డివిజన్ లోని,దేవరకొండ మండలం ,కట్ట కొమ్ముతాండ లో సర్వే తీరును పరిశీలించారు.సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు, కుటుంబ యజమానుల తోపాటు, ప్రజలతో ఈ బృందం సర్వే గురించి ముఖాముఖి మాట్లాడి సర్వే వివరాలను తెలుసుకున్నారు.సర్వే వల్ల ఏమైనా ఇబ్బందులు



ఉన్నాయా? అని, అడగగా, కుటుంబ యజమానులు నేనావత్ జుమాలి, మరో యజమాని నేనావత్ దస్సులు మాట్లాడుతూ తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, సర్వేకు వచ్చినవారు వివరాలు,ఆధార్ వంటివి అడగగా వివరాలను చెప్తున్నామని తెలిపారు. దేవరకొండ మున్సిపాలిటీలోని రెండవ వార్డులో రాష్ట్ర బృందం సర్వే తీరును పరిశీలించింది. ఇక్కడ రెండవ బ్లాక్ ఎన్యుమరేటర్ చంద్రమౌళి చేస్తున్న సర్వే ప్రక్రియను దగ్గరుండి బృందం పరిశీలించింది.అనంతరం సర్వే చేసిన ఫారాలను మున్సిపల్ కార్యాలయంలో ట్రంకు పెట్టెలలో భద్రపరచగా వాటిని రవిచంద్ర బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర బృందం వెంట జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు,దేవరకొండ ఆర్డీఓ ఎస్.రమణారెడ్డి ,తహసిల్దార్ సంతోష్ కిరణ్ ,దేవరకొండ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనం

# సదస్సు జయప్రదం చేయండి..

**-టి పి సి సి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య...**

**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 15(తరంగాలు)** మిర్యాలగూడ ఎన్ఎస్పి గెస్ట్ హౌస్ లో మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళనం సన్నాక సదస్సు మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు అంజన్న ,మాచర్ల సైదులు చింతలపాటి చిన శ్రీరాములు, లింగాల వెంకన్న పాల్గొని మాట్లాడారు ఈనెల 23 వ తారీఖున నల్గొండ జిల్లా నల్గొండలో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును ప్రతి గ్రామం నుండి పట్టణం నుండి అధిక



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వర్గీకరణ కు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పోలీటి బ్యూరో సభ్యులు దైద సత్యం మాదిగ ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ , ఎన్ఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ మచ్చ ఏడుకొండలు మాదిగ, మాదిగ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రేగురి రాము, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం డివిజన్ అధ్యక్షులు కోట విజయ్ కుమార్,మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, వడ్డె రాజు వేములపల్లి మాజీ ఎంపీపీ పుట్టల కృపయ్య మాజీ ఎంపిటిసి ఇజ్రాయిల్, మాజీ కౌన్సిలర్ సోమ సుందర్, వల్దాసు సురేష్, దైద వెంకటేశ్వర్లు, పుట్టల శ్రీనివాస్ దైద శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు, ఉత్తర సందీప్, వింజమూరి లలిత , కలకొండ హరీష్ గోవర్ధన్, దైద సురేష్, నుకపంగా మోహన్, మాదిగ మేధావులు ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రక్షణ చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలి

**-స్థానిక పత్రికల (చిన్న పత్రికల ) బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**-ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నరగౌని**

**వరంగల్ ప్రతినిధి, నవంబర్15(తరంగాలు):** జర్నలిస్టుల రక్షణ చట్టం దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు.శుక్రవారం వరంగల్ జిల్లా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ వరంగల్ జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణ జరిగింది. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ, జర్నలిస్టుల రక్షణ కోసం జర్నలిస్టు రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు పరచాలని అన్నారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, మరియు తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే చట్టం తీసుకురావాలని కోరారుఈ సమావేశంలో కండికొండ మోహన్ అధ్యక్షుడిగా, అవునూరి కుమారస్వామి జనరల్ సెక్రటరీగా,బత్తుల సత్యం ఖజాంచీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కొన్ని డిమాండ్లు చేశారు. సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి.జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని,యూనియన్ల జోక్యం లేకుండా



వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి,వాటిని ఎమ్పానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు.మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం,భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు.అనంతరం అధ్యక్షుడిగా కందికొండ మోహన్,ప్రధాన కార్యదర్శిగా అవునూరి కుమార్, కోశాధికారి బత్తుల సత్యం, ఉపాధ్యక్షులుగా లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, నగపూరి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా ఈద శ్రీనాథ్, వల్లేపు భాగ్యరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచకం నర్సయ్య, అడుప అశోక్, నీరూటి శ్రీహరి, నాగపూరి అవినాష్, కార్యవర్గ సభ్యులుగా గోనె కమలాకర్, సుంకరి కళ్యాణ్, మంతెన సురేష్, పారిజాతం సంతిష్ లు ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శిగా రావుల నరేష్ ను ఎన్నుకోవటం జరిగింది.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులుసొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**-నర్సంపేట ఆర్సి,నవంబర్ 15 (తరంగాలు):** దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తుండడంతోపాటు సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు.శుక్రవారం నెక్కొండ మండలం రేడ్లవాడ గ్రామంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,రెడ్లవాడ పిఎసిఎస్ చైర్మన్ జలగం సంపత్ రావు లతో కలిసి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పాటించి మంచి ధరను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్,రెడ్లవాడ సొసైటీ వైస్ చైర్మన్ రోజనాల సంపత్, మండల పార్టీ నాయకుల ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య, నెక్కొండ మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, దుదిమెట్ల రాజ్ కుమార్,మాజీ ఎంపీటీసీ సభ్యులు రవి, వీరభద్రయ్య,రాజశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం

# రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు

-నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**నర్సంపేట ఆర్సి,నవంబర్15 (తరంగాలు):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పెండ్యాల రాజు నియమితులయ్యారు.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల రాజు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి గా కొనసాగుతుండగా వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సూచన మేరకు పెండ్యాల రాజు ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియమిస్తున్నట్లు గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన పెండ్యాల రాజు మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ 30 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ సమగ్ర కుల గణన అని అన్నారు.జనాభా ప్రాతిపదికన 56 శాతానికి పైగా ఉన్న బీసీ కులాలకు కాంగ్రెస్ పార్టీ గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారమే సమగ్ర కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు భీమగాని యాదగిరి గౌడ్, కాసగాని అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు యాదవ్, జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతి గౌడ్, ఖానాపూరం మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి వేడుకలు ప్రారంభించిన పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతులు





**తరంగాలు/ పరకాల**
కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు శుక్రవారం తెల్లవారు జామున బ్రహ్మ ముహూర్తంన అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. దేవస్థాన కమిటీ, అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేదమంత్రోత్సవాల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా పరకాల నియోజకవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులతో పరకాల నియోజకవరర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించేలా కృపా కటాక్షం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు

## మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో

# డాక్టర్ వన్నాల వెంకటరమణ





-వర్ధ జిల్లా హింగన్ ఘాట్ నియోజకవర్గ అభ్యర్థి సమీర్ కునావర్ గెలుపుకోసం విస్తృత ప్రచారం...





**నాగపూర్, నవంబర్ 15(తరంగాలు ):** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా హింగన్ ఘాట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా 3 సార్లు హ్యాట్రిక్ సాధించిన హింగన్ ఘాట్ నియోజకవర్గ అభ్యర్థి సమీర్ కునావర్ గెలుపుకోసం విస్తృత ప్రచారం చేశారు.అనంతరం శ్రీ గురునానాక్ జయంతి సందర్భంగా శ్రీ పంజాబీ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన శిబిరం తో పాటు రక్తదాన శిబిరన్ని సందర్శించారు.ఈప్రచారంలో గాడిపెల్లి రాజేశ్వర్ రావు,హింగన్ ఘాట్ నియోజకవర్గ, వర్ధ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మరో అరుదైన అవార్డు దక్కించుకున్న శ్రీవేద యూనివర్స్ ది స్కూల్





**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ లోని శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును దక్కించుకుంది. ఉత్తమ విద్యా నాయకురాలిగా అవార్డు అందుకున్న డైరెక్టర్ డాక్టర్ అర్చనా రాయ్.వైజాగ్ లో ఘనంగా 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024 హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల వ్యవస్థాపకుడు, చైర్మన్ శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను మోస్ట్ ప్రామిసింగ్ స్కూల్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ కు దక్కడం అభినందనీయం అని శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం విశాఖపట్నం లో నిర్వహించిన 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024 కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ శివారులో గల శ్రీ వేద యూనివర్స్ ది స్కూల్ కు అరుదైన అవార్డు దక్కింది.ఈ సందర్భంగా అకాడమిక్ ఎక్సలెన్స్‌లో అత్యంత మనోజ్ఞమైన పాఠశాలబి అవార్డును శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ , ఉత్తమ విద్యా నాయకురాలు అవార్డు పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అర్చనా రాయ్‌కు లభించాయని చైర్మన్ ఆనందంగా వెల్లడించారు.లింక్డిన్ సంస్థతో పార్ట్నర్‌గా ఉన్న ఆర్డర్‌కామ్ మీడియా సంస్థ నిర్వహించినలింక్డిన్ ప్రెజెంట్స్ 13వ న్యూ నార్మల్ ఎడ్యుకేషన్ లీడర్షిప్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2024కార్యక్రమాన్ని విశాఖపట్నంలోని ది ఫెయిర్‌ఫీల్డ్ బై మెరియట్ లో ఈ అవార్డులు ప్రదానం చేశారని తెలిపారు. మా పాఠశాల శ్రీవేద యూనివర్స్ ది స్కూల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను “అకాడమిక్ ఎక్సలెన్స్‌లో అత్యంత మనోజ్ఞమైన పాఠశాల” పురస్కారాన్ని అందుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోమాండ్ల తెలిపారు

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు...



**చెన్నారావుపేట, నవంబర్15(తరంగాలు):**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని గ్రామంలోని మహిళలు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆది దంపతుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహిళలు భగవంతుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బుర్ర దంపతులు



**తరంగాలు/ నడికూడ**
నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామం లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని తాళ్ల పెల్లి వజ్రంమ్మ ఆధ్వర్యంలో నాగదేవుని టెంపుల్ దగ్గర కార్తీక పౌర్ణమి సందర్భంగా హెూమ గుండాలు నిర్వహించడం జరిగింది. ఈ హెూమ గుండాల పూజకు ముఖ్యఅతిథిగా నడికుడ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి బుర్ర దీప దేవేందర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ కోమల, తాళ్లపల్లి వసంత, తాళ్లపల్లి కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర సురేందర్ గౌడ్, జీజ బాయ్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప పాదయాత్ర

**-టీఆర్ఎస్(డి)వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణలో ప్రజాసంకల్ప పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు వినడానికి, ప్రతి గ్రామంలో పల్లెనిద్ర చేస్తూ తెలంగాణ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన పాదయాత్ర ప్రజాసంకల్ప పాదయాత్రతెలంగాణ వచ్చి పది సంవత్సరాలు దాటిన మన సంపద అవినీతికి ఆహుతి అయిపోయినది. ప్రజాధనం వ్యర్థమైపోయినది. ప్రజలు కష్టాల పాలు అయిపోయారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. పేదరికం పెరిగింది. నిరుద్యోగం పెరిగింది. ఆదాయ అసమానతలు పెరిగాయి. ధరలు పెరిగినాయి.రైతుల కష్టాలు పెరిగినాయి. అవ్వ తాతల ఇబ్బందులు చెప్పలేం. ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు, పెన్షన్ సౌకర్యం, రైతు రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, దళిత బంధు గత ప్రభుత్వం గాలికి వదిలేసింది.గత పది సంవత్సరాల కాలంలో అవినీతి రాజ్యమేలుంది. కాలేశ్వర ప్రాజెక్టులో అవినీతి జరిగింది. విద్యుత్ ఒప్పందంలో అవకతవకలు జరిగినాయి. అవినీతి చేసిన అధికారులు ప్రపంచ దేశాలకు పారిపోయారు. గ్రీన్ కార్డులు తెచ్చుకున్నారు.తెలంగాణ అమరవీరుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయింది. రాష్ట్రానికి పెట్టుబడులు లేవు. ఆదాయ వనరులు తగ్గిపోయినాయి.హైదరాబాద్ రాష్ట్ర రాజధాని భారత దేశంలో ఒక అద్భుతమైన రాజధాని. హైదరాబాద్ రాజధానిని తీసివేస్తే మిగిలిన జిల్లాలలో పరిస్థితి ఎడారి మయంగా గత ప్రభుత్వం మార్చినది.పాలకులే యముడులా ఉన్న సంపదనంతా దోచుకుంటే తెలంగాణ ప్రజల పరిస్థితి ఏమిటి,తెలంగాణ కోసం అమరులైన 1300 మంది విద్యార్థుల ఆత్మ త్యాగాలకు అర్థమేమి ఉన్నది. తెలంగాణ మేధావుల పోరాటానికి, సకల జనుల పోరాటానికి అర్థమేమున్నది తెలంగాణలో వివిధ రంగాలలో, వివిధ డిపార్ట్మెంట్లలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా జరిగే పాదయాత్ర పేరు ప్రజాసంకల్ప పాదయాత్ర గా నామకరణం చేయడం జరిగినట్లు తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# కార్తీకమాసం పూజలో పాల్గొన్న అడుప నాగలక్ష్మి



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురకైన కార్యకర్తగా పనుల సైతం పక్కనపెట్టి పార్టీయే నా కన్నతల్లి అనుకొని ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసిన 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ సతీమణి నాగలక్ష్మి శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇదే కార్తీక మాసం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గెలుపు కోసం ప్రత్యేకంగా పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.అత్యధిక మెజార్టీతో గెలుపు పొందారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఎన్ని ఎదురు దెబ్బలు పెట్టిన బెదరకుండా పార్టీ కోసం అనేక సేవలు చేశాడని ఇట్టి విషయంలో భాగంగా వర్ధన్నపేట శాసనసభ్యులు నమ్మిన బంటుగా నిలిచిన అడుప మహేష్ కు గుర్తింపు నిచ్చే నామినేటెడ్ పదవి ఇవ్వాలని పూజలు నిర్వహించారు.

# జగ్గయ్యపేట పట్టణంలో ఆధార్ సెంటర్..?



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** జగ్గయ్యపేట పట్టణం గతంలో పోస్ట్ ఆఫీస్,ఆంధ్రా బ్యాంకు,స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, సప్తగిరి బ్యాంకు, మండల తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఎంపిక చేసిన కొన్ని సచివాలయాలలో ఆధార్ కార్డు కొత్తగా మరియు మార్పులు చేర్పులు కోసం సెంటర్ ఉండేది.కాని ప్రస్తుతం విద్యార్థులకు తల్లికి వందనం, సూపర్ సిక్స్ ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డులలో మార్పులు, చేర్పులు,నూతన కార్డులు అవసరం అవ్వడంతో ప్రజలు ఆధార్ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు.దీనితో జగ్గయ్యపేట పట్టణం పోస్ట్ ఆఫీస్ లో గల ఆధార్ కేంద్రం మూత వేశారు.ఆధార్ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయోనని ప్రజలు రోజుల తరబడి వెతుక్కుంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వ ఉన్నతాధికారులు పోస్టాఫీసు లో ఆధార్ కేంద్రాన్ని పునరుద్దరించాలని మరియు మండల తహాశీల్దార్, మండల పరిషత్ ,మున్సిపల్ ఆఫీస్ లలో ఆధార్ కేంద్రాలను ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-గ్రూప్ -3 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు జారీచేసిన జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు,మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30వరకు రెండు సెషన్లు,నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని,ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని,వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి,మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు,మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని,దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని,అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు,ఫోటోతో కూడిన హాల్ టికెట్,ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు.అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్,సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్,బ్లూటూత్ డివైజెస్,వాచ్,మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్,జోలాస్, పౌచెస్,రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్,లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం,గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి),ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని,బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని,ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని,పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని,నిబంధనలు పాటిస్తూ,సజావు పరీక్షల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో అన్నదానం

**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 355వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహణ**



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 15(తరంగాలు):** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మామిండ్ల వీరయ్య పల్లి గ్రామం,నల్లబెల్లి మండలం,వరంగల్ జిల్లాకు చెందిన ఊరటి లక్ష్మి - బుచ్చిరెడ్డి దంపతుల తృతీయ కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు ఊరటి రవికుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఊరటి రవికుమార్ రెడ్డి - లాస్య రెడ్డి దంపతుల సహకారంతో ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్ లో ఉన్న చిన్నారులకు 355వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఊరటి లక్ష్మి - బుచ్చిరెడ్డి,ఊరటి రవికుమార్ రెడ్డి - లాస్య రెడ్డి , ఊరటి దియా రెడ్డి,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణ ప్రజలకు మధిర టౌన్ పోలీస్ వారి విజ్ఞప్తి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మధిర టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య ఆధ్వర్యంలో మధిర ట్యాంక్ బండ్ పై స్పెషల్ డ్రైవ్ వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది.బహిరంగ ప్రదేశంలో మహిళల పై అననుకూలమైన లేదా అనుచితమైన వ్యాఖ్య చేస్తే ఈవ్ టీజింగ్ కింద సెక్షన్ 79 ఆఫ్ బి.ఎన్.ఎస్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుంది.మధిర టౌన్ పోలీసులు ట్యాంక్ బండ్ వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిఘా పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా యువనస్తులకు మధుర ఎస్సై గీత బోధ చేస్తూ...సరదా కోసం,స్నేహితుల కోసం మత్తు పదార్థాల జోలికి వెళ్లకండి.ఆ బలహీన క్షణాలను జయించి..జీవితంలో విజేతలుగా నిలవండి..మత్తు చిత్తులో కుటుంబాన్ని నాశనం చేసుకోవద్దనీ మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య యవనస్తులకు హితబోధ చేశారు.

# మృతురాలి పార్థివదేహానికి నివాళులర్పించిన...

**-మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి**



**నల్లబెల్లి నవంబర్15 (తరంగాలు):** నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన కాజా మైనొద్దిన్ తల్లి మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి మృతురాలి పార్దివాదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్త్రారీ శేఖర్,మాజీ సోసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి,క్లస్టర్ఇంచార్జి రమేష్,రుద్రగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు తిరుపతి,మందటి శ్రీనివాస్, రవీందరెడ్డి యూత్ అధ్యక్షులు పెండ్యాల రాకేష్, రమేష్,అభి,సాంబయ్య,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

**పర్వతగిరి, నవంబర్ 15(తరంగాలు):** మండల పరిధిలోని సోమారం, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన చౌడ రాఘవులు అన్న చౌద లక్ష్మి నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు లక్ష్మి నారాయణ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదేవిదంగా రోళ్ళకల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగపురి సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కల్లెడ గ్రామానికి





చెందిన చెనమాల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలోవరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామ పార్టీల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం





## –జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్






**నల్గొండ ఆర్సీ,నవంబర్ 15(తరంగాలు):** క్రీడల్లో ఓటమి గెలుపు అనేది సహజమని, ఓటమిని పాజిటివ్ గా తీసుకొని ముందుకు వెళ్ళాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు.నల్లగొండ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నందు 9 నెలల పాటు శిక్షణ పొందుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లకు రెండు రోజుల పాటు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పాల్గొని ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నందు 9 నెలల శిక్షణా కాలంలో ఎంతో క్రమశిక్షణతో శిక్షాకులు నేర్పిన శిక్షణా నేర్చుకొని ఈ నెల 21 వ తేదీన పూర్తి కానున్న సందర్భంగా ఈ యొక్క స్పోర్ట్స్,గేమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రీడలు వల్ల టీమ్ స్పిరిట్ ,లీడర్షిప్ క్వాలటీస్ పెరుగుతాయన్నారు.మీకు మీ యొక్క విది నిర్వహణలో ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.అలాగే క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం, ఆరోగ్యంగా ఉంటూ మీ యొక్క ఆయుషు పెరుగుతుందని అన్నారు. విధినిర్వహణలో క్రీడలు ఎంతో అవసరమైనవని మనం అందరం క్రీడలు అనేవి జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని,విధి నిర్వహణలో భాగంగా మనం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని, శారీరకంగా దృఢంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ 9 నెలల కాలంలో ఇక్కడ శిక్షాకులు నేర్పిన క్రమశిక్షణ మీ యొక్క ఉద్యోగ సర్వీస్ మొత్తం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.మీరు మీ యొక్క లక్ష్యాలను ఇంతటితో ఆపకుండా కష్టపడుతూ ఉన్నత ఉద్యోగాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో డిటీసీ అడిషనల్ ఎస్పీ రమేష్, డిటీసి డిఎస్పీ విఠల్ రెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,సి.ఐ లు రాజశేఖర్ రెడ్డి,రాజు ఆర్.ఐ హరిబాబు,యస్.ఐలు ప్రవీణ్, భరత్,శ్రీను, ఆర్.యస్.ఐ అఖిల్, ఇండోర్ మరియు ఔట్ డోర్ స్టాఫ్ వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై అక్రమ కేసులు ఎత్తేస్తాం-

## -నారాలోకేశ్.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** అమరావతి: వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. న్యాయపరంగా చిక్కులు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తుఅ న్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనసభలో ఆయన ప్రసంగించారు. గత ఐదేళ్లలో ఉద్యోగ నియమకాలు సున్నా అని విమర్శించారు. డీఎస్సీ ద్వారా ఒక్క పోస్టు భర్తీ చేయలేదని మండిపడ్డారు. ఉపాధ్యాయులపై వైకాపా హయాంలో పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తామన్నారు.

# పద్మశాలి వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 15(తరంగాలు):** కార్తీక మాసంలో నిర్వహించే పద్మశాలి వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నరేంద్ర అన్నారు. శుక్రవారం పద్మశాలి కళ్యాణ మండపం చార్బోలి ఆవరణలో జిల్లా పద్మశాలి సంగం సమావేశం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వన్నాల నరేంద్ర ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి పట్టణ పద్మశాలి సంఘాల ప్రతినిధులు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఈ నెల 24వ తేదీ ఆదివారం రోజున కిలా వరంగల్ వాకర్స్ గ్రౌండ్ లో పద్మశాలి కార్తీకమాస వనభోజనాలు నిర్వహించడం జరుగుతుంది.కావున ఉమ్మడి జిల్లా పద్మశాలి కుల బాంధవులందరూ ఈ కార్తీక మాస వనభోజనాలకు తరలి రావాలన్నారు. గతంలో జరిగినట్టుగా ఈ సంవత్సరం సినీ కళాకారులచే ప్రదర్శనలు మరియు మార్కండేయ పూజలుఅభిషేకాలు,ఉసిరి పూజలు దీపోత్సవం జరుగుతాయని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.కావున పద్మశాలి కుల బాంధవులందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాలుపంచుకొని మార్కండేయని ఆశీస్సులు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్,పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు డి ఎస్ మూర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, రాష్ట్ర పోపా అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్,పట్టణ యువజన సంఘం అధ్యక్షులు బేసి అశోక్,ఉపాధ్యక్షులు బైరి శ్యాంసుందర్,చిప్ప వెంకటేశ్వర్లు,మాచ కుమార్ స్వామి,పట్టణ పద్మశాలి నాయకులు గడ్డం భాస్కర్,ధర్మపురి రాజా గోవిందు,బాసాని శ్రీనివాస్,బైరి మురళి కృష్ణ,తాళ్ల సమ్మయ్య,తుమ్మ రమేష్,ఆడెపు వెంకటేశ్వర్లు. చిలువేలు రాజేందర్,కూచన క్రాంతి,నందాల చందర్ బాబు, తదితరులు పాల్గొన్నారు ఇట్లు గోరంట్ల రాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





## -అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన

## -పాలకుర్తి ఎమ్మెల్యే హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్,నవంబర్ 15 (తరంగాలు):** తొర్రూర్ పట్టణంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి హాజరై స్వామి వారినీ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవస్థాన సభ్యులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి పూర్ణకుంభాలతో ప్రత్యేక స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ కార్తీక కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.స్వామి వారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందని, దేవుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు .దైవ అనుగ్రహంతో



ప్రతి ఇంట్లో కార్తీకమాసం వెలుగులను వారి జీవితాలలో నింపాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఆలయ అభివృద్ధికి, సహ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు,ఆలయ అర్చకులు, భక్తులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా జయంతి వేడుకలను ప్రారంభించిన

## జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



**జనగామ బ్యూరో, నవంబర్ 15(తరంగాలు ):** జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనగామ లోని కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు ధర్తి అబా భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అధికారులుతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూగిరిజన జాతి ఆత్మగౌరవం ఇనుమడింప జేసిన చైతన్య దీప్తి, ఆశా జ్యోతి ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా అన్నారు.బ్రిటిష్ వారి ప్రాబల్యం ఉన్నప్పుడే విల్లంబులచే చిన్న కుగ్రామం నుండి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహానీయుడన్నారు. గిరిజనాభివృద్ధి కొరకు విశేష కృషి సల్పిన బిర్సా ముండ ఆశయ సాధనలో మనమందరం భాగస్వాములు అయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వినియోగించుకోవాలన్నారుఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ప్రేమకళ, వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, విద్యాశాఖ అధికారి రాము, కలెక్టర్ కార్యాలయం ఏ. ఓ. మన్సూరి, చేతి వృత్తి సమన్వయ కమిటీ అధ్యక్షులు గోపి, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరంలో అన్నదాన కార్యక్రమం

**ఫరూక్ నగర్ నవంబర్ 15 (తరంగాలు):** షాద్ నగర్ ఫరూక్ నగర్ మండల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమం చేయడం జరిగింది ప్రతి పౌర్ణమి రోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తజనులకు అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు అన్న ప్రసాద వితరణ దాత ప్రముఖ వ్యాపారవేత్త అగిరు విష్ణుమూర్తి గారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ శివ కరుణాకర్ గుబ్బ చంద్రశేఖర్ అశోక్ వీరేష్ పొల బాలరాజు గాజవాడ యశ్వంత్ రాజ్ గడ్డం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సి పి ఎం ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఎండి జహంగీర్**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** డిసెంబర్ 15 నుండి 17 వరకు చౌటుప్పల్ లో జరగనున్న సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదానికి ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు.శుక్రవారం వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఇంటింటి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ కేంద్రంలోని ర్వహిస్తున్నామని 15 వ తేదీన 10 వేలమందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఆవిర్భవించి ఎనిమిదేళ్లయిన అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న జిల్లాలో అనేకమంది చిన్న,సన్నకారు,మధ్యతరగతి రైతులు సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతున్నారని మరొకవైపు మూసి కాలుష్య జలాలతో పండిన పంటలకు ఆదరణ లేక రైతులు ఆర్థికంగా దివాలా తీస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు, జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నా బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం,పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం,గంధమల్ల రిజర్వాయర్ పనులు నత్తనడకలో సాగుతున్నాయన్నారు,సిపిఎం దశాబ్దాల పోరాట ఫలితంగా చిన్న నీటి వనరులుగా ఉన్న బునాదిగాని, పిల్లాయిపల్లి కాలువలకు ఇటీవల కాలంలో నిధులు విడుదల చేశారని ప్రభుత్వం కాల్వల మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాను పరిశ్రమల కాలుష్యం పట్టిపీడిస్తున్న, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రజల సమస్యల్ని పట్టించుకోవడంలో వారిని ఆదుకోవడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని రుణమాఫీ కానీ రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని రైతు బీమాను విడుదల చేయాలని మార్కెట్లలో నిలువ ఉన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా మహాసభల్లో జిల్లా వ్యాప్త సమస్యలపై మరిన్ని ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందించి కార్యచరణను ప్రకటిస్తామన్నారు, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం 3 వ మహాసభల జయప్రదానికి జిల్లా ప్రజలందరూ తమ ఆర్థిక తోడ్పాటును అందించి ఇంటింటి సిపిఎంకార్యక్రమాన్ని ఆదరించాలని,అన్ని వర్గాల ప్రజలందరూ తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు వాకీటి వెంకట్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి, నాయకులు దొడ్డి బిక్షపతి, వడ్డేమాన్ వెంకటయ్య,మారబోయిన నరసింహ, వేముల నాగరాజు,కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్లకొండ శంకరయ్య,ఈర్ల రమేష్,మారబోయిన ముత్యాలు, వడ్డేమాన్ రవి,దయ్యాల నరసింహ, వరకాంతం పుల్లారెడ్డి,ఈర్ల కృష్ణయ్య,వేముల బాబు, సందుల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి పోటెత్తిన భక్తులు

**-నోముల జంగారెడ్డిచే అన్నదాన కార్యక్రమం నిర్వహణ.**






**భువనగిరి,నవంబర్15 (తరంగాలు ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలోని మూసీనది త్రివేణి సంగమం నందు కొలువై ఉన్న శివాలయాన్ని కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక దర్శించుకోవడం జరిగింది.శివాలయానికి వచ్చిన భక్తులు పూజలు వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆ గ్రామానికి చెందిన నోముల జంగారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, భక్తులకు ఇబ్బంది కలవకుండా ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెల్దుర్తి గిరిధరచారి,మాజీ సర్పంచులు కీసరి రాంరెడ్డి,కాసుల కృష్ణ,వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ,వరికుప్పల మల్లేశం,కందుల తానేష్,గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాట సమరయోధుడు బిర్స ముండా

**-ఎంపీడీవో రామకృష్ణ.**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర సమరయోధుడు, జానపద నాయకుడు బిర్స ముండా అని పినపాక గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. నవంబర్ 2024న బిర్స ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా పినపాక గ్రామపంచాయతీ నందు ఏర్పాటుచేసిన గ్రామసభకు ఎంపీడీవో రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని,19వ శతాబ్దపు చివరి రోజుల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలియనేరియన్ ఉద్యమానికి సారిధ్యం వహించాడని, 22 ఏళ్ళ వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించాడని తద్వారా స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచిన ఆయన గౌరవార్థం భారత పార్లమెంటులో సెంట్రల్ హాల్లో అతని చిత్రపటం కూడా ఉంచారని తెలిపారు. బిర్స ముండా జయంతిని పురస్కరించుకొని గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తుల చేత పరిసరాల పరిశుభ్రత గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన, స్వచ్ఛమైన గ్రామ సంకల్పానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సభలో పాల్గొన్న గిరిజనులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ఉమామహేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల నష్టపోతున్న బీసీలు...

**-లింగంగౌడ్**




**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 15(తరంగాలు)**
బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలి 6 శాతం జనాభా లేని అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు కేటాయించి బీసీల నోటి కాడి ముద్ద లాక్కున్న బీజేపీ ప్రభుత్వం యొక్క తీరును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తీవ్రంగా దుయ్యబట్టారు. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ బీసీల ద్రోహులని బీసీ సంక్షేమ సంఘం గుర్తిస్తుంది . బీసీ అభ్యర్థుల కన్నా తక్కువ మార్కులకు ఈడబ్ల్యూఎస్ కోటాలో అగ్రవర్ణాలు ఉద్యోగాలు పొందటం ఏంటని మేము బీసీలుగా ప్రశ్నిస్తున్నాం.పేరుకే ఎస్సీ ఎస్టీ బీసీ లకు రిజర్వేషన్లు, నిజానికి అత్యధిక రిజర్వేషన్ లు పొందుతున్న అగ్రవర్ణాలు ఉదాహరణకు మొన్న విడుదలైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పోస్టుల ఫలితాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వారికి- 627 ర్యాంక్ కి జాబ్ వస్తే బీసీ.బీ 387 ర్యాంక్ కి జాబ్ రాలేదు..మొత్తం అగ్ర కులాల జనాభాలో 6% మంది ఉద్యోగాలకు పోటీ పడితే మొత్తం ఉద్యోగాలలో 17% ఉద్యోగాలు పొందారు..గ్రూప్ - 4 ఉద్యోగాలలో ఈడబ్ల్యూఎస్ లో 365 ర్యాంక్ కి జాబ్ వస్తే బీసీ బీ కి 120 ర్యాంక్ కి జాబ్ రాలేదు బీసీ డీ కి 160 ర్యాంక్ కి జాబ్ రాలేదు టీచర్ ఉద్యోగాలలో కూడా ఇదే మాదిరిగా జరిగిన విషయం విధితమే..

## కార్తీక పౌర్ణమి పూజలు చేసిన మహిళలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కార్తీక మాసం పర్వదినం సందర్భంగా, దీపాలను వెలిగించి పూజలు చేసిన మహిళ మణులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు సంగీత, రోహిణి, వరమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షించిన ఎంపిడిఓ,ఎంపీఓ

**-కార్తీక పౌర్ణమి పండుగ, సెలవు రోజున కూడా సమగ్ర సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు**






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పల్లెర్ల, సిద్దాపరం గ్రామాలు మరియు మండల కేంద్రంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పండుగ రోజున కూడా ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి సర్వేకి సంబంధించిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించాలని ఎంపిడిఓ జె రాములు నాయక్,ఇంచార్జీ ఎంపీఓ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డిలు ఎన్యూమరేటర్లకూ సూచించారు. ఈ సర్వే కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏలు, ఏఫ్ఏలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే

**-సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపిడిఓ, సర్వే సూపర్వైజర్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ పరిధి 0043 బ్లాక్ లో నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీఓ జె రాములు నాయక్ , సర్వే సూపర్ వైజర్ సంతోష్ కుమార్. ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే ఫారాలు పరిశీలించారు.

## ఆర్ఆర్ పాన్ షాప్ ని ప్రారంభించిన మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ గుడి ఎదురుగా బన్నీ ఫ్యామిలీ రెస్టారెంట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ పాన్ షాప్ ను మర్యాల గ్రామ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుర్మిండ్ల దామోదర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం షాపు యజమాని షేక్ జిలానీకి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు నక్క నరేందర్ బాబు గౌడ్,షేక్ హసన్ అలీ, మౌలానా ఇనైతుల్లా, శానూర్ మరియు పసియోద్దీన్, రషీద్,దేవా, రాజు,ఆకాష్, అన్వర్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల వంటశాల షెడ్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాముల వంట శాల షెడ్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ వంటశాల షెడ్ ను గ్రామానికి చెందిన విజయ ఫార్మా అధినేత గొప్ప విజయ మల్లారెడ్డి,కల్పన లింగారెడ్డిలకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు షెడ్ నిర్మాణం చేసినందుకు అయ్యప్ప స్వాముల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అయ్యప్పా స్వాములు. తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఎస్బీఐ వడ్డీరేట్ల పెంపు

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ రుణ గ్రహీతలకు షాకిచ్చింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని ఐదు బేసిస్ పాయింట్లు పెంచింది. ఎంపిక చేసిన కాలపరిమితి కలిగిన రుణాలపై మాత్రమే వడ్డీరేట్లను సవరించింది.దీంట్లోభాగంగా ఏడాది కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును 0.05 శాతం సవరించడంతో రేటు 9 శాతానికి చేరుకున్నది. ఈ రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. మూడు, ఆరేండ్ల కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును ఐదు బేసిస్ పాయింట్లు సవరించిన బ్యాంక్.. నెల, రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై వడ్డీని యథాతథంగా ఉంచింది. గత కొన్నిరోజుల్లో ఎంసీఎల్ఆర్ని రెండు సార్లు సవరించింది.

## మెర్సిడెజ్ బెంచ్ కార్లు ఇక పిరం.. జనవరి నుంచి మూడు శాతం ధర పెంపు..!



ముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ -బెంజ్ కార్లు పిరం కానున్నాయి. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి అన్ని మోడల్ కార్ల ధరలు రూ.మూడు శాతం వరకూ పెరుగుతాయని మెర్సిడెజ్ బెంజ్ ప్రకటించింది. ఇన్ పుట్ కాస్ట్లు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఆపరేషనల్ ఖర్చులు పెరిగిపోవడం వల్లే కార్ల ధరలు పెంచక తప్పడం లేదని మెర్సిడెజ్ బెంజ్ పేర్కొంది. దీని ప్రకారం మెర్సిడెజ్ బెంజ్ జీఎల్సీ పై రూ.2 లక్షలు, టాప్ హై ఎండ్ మెర్సిడెజ్ %--% మే బ్యాచ్ ఎస్ 680 లగ్జరీ లిమౌసిన్ ధర రూ. 9 లక్షలు పెరుగుతుందని ఓ ప్రకటనలో మెర్సిడెజ్ బెంజ్ తెలిపింది.

## త్వరలో మార్కెట్లోకి హెచ్ఎండీ పల్స్ 2 ప్రో.. ఇవీ డిటెయిల్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హెచ్ఎండీ తన హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ను త్వరలో మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ ఫోన్ యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 20వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఏడాది ప్రారంభంలో హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ యూనిసోక్ టీ606 ఎస్వోసీ ప్రాసెసర్, 6.65 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. బ్లాక్ ఓషన్, గ్లేసియర్ గ్రీన్, ట్విలైట్ పర్పుల్ రంగుల్లో లభించే హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ ధర రూ.16 వేలు (180 యూరోలు) పలికింది. తాజాగా మార్కెట్లోకి రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ఎల్ఈడీ ఫ్లాష్ తోపాటు స్క్వేర్ షేప్డ్ కెమెరా ఐలాండ్ ప్లస్ డ్యుయల్ రేర్ కెమెరా ఉంటాయి.త్వరలో రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ బ్లూ, గ్రీన్, ఎల్లో కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐపీఎస్ ఎల్సీడీ హెచ్డీం డిస్ ప్లే, యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. 20 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో రానున్నది

## స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్తో ఎలక్ట్రిక్ హోండా యాక్టీవా.. 27న ఆవిష్కరణ..



ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) త్వరలో ఆవిష్కరించనున్న ఎలక్ట్రిక్ స్కూటర్ టీజర్ విడుదల చేసింది. స్విమ్ ఆర్మ్ మౌంటెడ్ యూనిట్గా కనిపిస్తుంది. అత్యధికంగా ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్లు మిడ్ డ్రైవ్ పర్మినెంట్ మ్యాగ్నటిక్ సింక్రోనస్ (పీఎంఎస్) మోటార్ వాడతారు. పలు ఈ-స్కూటర్లలో బీఎల్డీసీ హబ్స్, స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్లు వాడతారుబజాజ్ చేతక్ ఈవీ, హీరో మోటో కార్ప్ వారి విదా వీ1 వంటి స్కూటర్లలో స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ స్కూటర్లు ఉన్నాయి. బజాజ్ ఆటో, హీరో మోటో కార్ప్ దారిలోనే హోండా పయనిస్తోంది. హోండా యాక్టీవా ఎలక్ట్రిక్ స్కూటర్ను మార్కెట్లోకి తెస్తున్నది. ఈవీ స్కూటర్ తయారీలో సంక్లిష్టతను, విద్యుత్ బదిలీ నష్టాన్ని స్వింగ్ ఆర్మ్ మౌంటెడ్ మోటార్ తగ్గించేస్తుంది. అందుకోసం బెల్ట్ డ్రైవ్ లేదా చైన్ డ్రైవ్ పీఎంఎస్ మోటార్ తో వస్తుందీ హోండా యాక్టీవా ఎలక్ట్రిక్ స్కూటర్. నూతన ఎలక్ట్రిక్ స్కూటర్ యాక్టీవాకు ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ తోపాటు డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, నేవిగేషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. వీటితోపాటు కనెక్టెడ్ టెక్ వయా ప్యాక్స్ అందిస్తోంది హోండా మోటార్ సైకిల్స్ అండ్ స్కూటర్స్. కర్ణాటకలోని నర్సాపురాలో డెడికేటెడ్ ఈవీ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామని గతేడాదే ప్రకటించింది హోండా మోటార్ సైకిల్స్. ఈ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్లో 2030 నాటికి పది లక్షల యూనిట్లు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది. స్వాప్ స్వాపబుల్ బ్యాటరీ అండ్ ఫిక్స్డ్ బ్యాటరీ పవర్డ్ ఎలక్ట్రిక్ స్కూటర్ల ప్లాట్ ఫామ్ పై ఎలక్ట్రిక్ యాక్టీవా రూపుదిద్దుకుంటున్నది. హోండా మోటార్ సైకిల్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ ఫిక్స్డ్ బ్యాటరీతో వస్తుందని భావిస్తున్నారు. హోండా మొబైల్ పవర్ ప్యాక్ ఈ ఆధ్వర్యంలో స్వాపబుల్ బ్యాటరీ ఆప్షన్తో మరిన్ని కమర్షియల్ అప్లికేషన్స్ సిద్ధం చేయాలని హోండా యోచిస్తున్నది.ఈ నెల 27న హోండా మోటార్ సైకిల్స్ తొలి ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరించడానికి రంగం సిద్ధం చేస్తున్నది.

## ప్రోకబడ్డీ లీగ్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ జోరుకు బ్రేక్

### -యూపీ యోధాస్తో చేతిలో ఓటమి



ప్రోకబడ్డీ లీగ్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ జోరుకు బ్రేక్ పడింది. నాలుగు వరుస విజయాలనంతరం పరాజయాన్ని చవిచూసింది. నొయిడా వేదికగా గురువారం యూపీ యోధాస్తో జరిగిన మ్యాచ్లో 34-40 తేడాతో ఓటమిపాలైంది. అయితే మ్యాచ్ మధ్యలో కెప్టెన్ పవన్ సెహ్రావత్ గాయం కారణంగా కోర్టును వీడటం తెలుగు టైటాన్స్కు ప్రతికూలంగా మారింది. 12 నిమిషంలోనే పవన్ గాయంతో మ్యాచ్కు దూరమయ్యాడు. కెప్టెన్ దూరమైనప్పటికీ తెలుగు టైటాన్స్ గొప్ప పోరాటపటిమ చూపించింది. తొలి అర్ధభాగంలో యూపీ యోధాస్పై 20-16తో పైచేయి సాధించింది. ప్రత్యర్థి జట్టును ఒక్కసారి ఆలౌట్ చేసింది. అయితే సెకండ్ హాఫ్లో తడబడింది. ప్రత్యర్థి దూకుడు ముందు నిలవలేకపోయింది. రెండు సార్లు ఆలౌటై పాయింట్లను సమర్పించుకుంది. యూపీ యోధాస్ జట్టులో భవానీ రాజ్పుత్ 12 పాయింట్లు, భరత్ 11 పాయింట్లతో సత్తాచాటాడు. తెలుగు టైటాన్స్లో విజయ్ మాలిక్ 15 పాయింట్లతో పోరాడాడు. ఈ సీజన్లో ఇప్పటివరకు తొమ్మిది మ్యాచ్లు ఆడిన తెలుగు టైటాన్స్ అయిదు విజయాలు సాధించింది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో నిలిచింది. కాగా, నొయిడా వేదికగా జరిగిన మరో మ్యాచ్లో తమిళ్ తలైవాస్పై యు ముంబా 35-32 పాయింట్లతో విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి తమిళ్ తలైవాస్ను చిత్తు చేస్తూ పాయింట్లు కొల్లగొట్టింది. ఫస్ట్ హాఫ్ ముగిసేసరికి 23-12 పాయింట్లతో భారీ ఆధిక్యంలో నిలిచింది.అయితే సెకండ్ హాఫ్లో తమిళ్ తలైవాస్ గొప్పగా పుంజుకుంది. రైడింగ్, ట్యాకిల్లో సత్తాచాటుతూ తిరిగి పోటీలోకి వచ్చింది. కానీ అంతిమంగా విజయతీరాలకు చేరలేకపోయింది. తమిళ్ తలైవాస్ జట్టులో మొయిన్ 10 పాయింట్లతో పోరాడాడు. యు ముంబా జట్టులో మంజీత్ 10, అజిత్ చౌహన్ 8 పాయింట్లతో సత్తాచాటారు. కాగా, ఇవాళ రాత్రి 8 గంటలకు బెంగాల్ వారియర్స్తో పట్నా పైరేట్స్, జైపూర్ పింక్ పాంథర్స్తో గుజరాత్ జెయింట్స్ తలపడనుంది.

## ఒకే ఇన్నింగ్స్లో 10 వికెట్లు




రంజీ ట్రోఫీలో చరిత్ర సృష్టించిన అన్షుల్ కాంబోజ్

హర్యానా స్టార్ ఫాస్ట్ బౌలర్ అన్షుల్ కాంబోజ్ ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్లో కేరళపై ఒక ఇన్నింగ్స్లో మొత్తం 10 వికెట్లు పడగొట్టి అద్వితీయమైన ఫీట్ సాధించాడు. శుక్రవారం లాహ్లీలోని చౌదరి బన్సీ లాల్ క్రికెట్ స్టేడియంలో కేరళ, హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో ఈ ఫాస్ట్ బౌలర్ ఈ అద్భుతం నమోదు చేశాడు. రంజీ ట్రోఫీలో ఒక ఇన్నింగ్స్లో మొత్తం 10 వికెట్లు తీసిన మూడో బౌలర్గా అన్షుల్ కాంబోజ్ 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. 23 ఏళ్ల బౌలర్ కేరళ బ్యాటర్స్ ను కేవలం 49 పరుగులు ఇచ్చి 10 వికెట్లు తీసుకున్నాడు. అన్షుల్ కాంబోజ్ అద్భుతమైన స్పెల్తో కేరళ మొదటి ఇన్నింగ్స్లో 291 పరుగులకు ఆలౌటైంది. రంజీ ట్రోఫీ చరిత్రలో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్ ప్రేమంగుసు మోహన్ ఛటర్జీ. ఆయన 1956-57 సీజన్లో బెంగాల్ తరఫున రికార్డు సృష్టించాడు. 1985-86 ఎడిషన్లో విదర్భతో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ తరఫున ప్రదీప్ సుందరం ఒక ఇన్నింగ్స్లో 10 వికెట్లు పడగొట్టాడు. ఓవరాల్గా, ఫస్ట్క్లాస్ క్రికెట్లో 10 వికెట్లు తీసిన ఆరో భారత బౌలర్గా కాంబోజ్ నిలిచాడు. ఈ జాబితాలో వెటరన్ లెగ్ స్పిన్నర్లు అనిల్ కుంబ్లే, సుభాష్ గుప్తే, దేబాశిష్ మొహంతీలు కూడా ఉన్నారు.

# స్పోర్ట్స్

## ఆల్టైమ్ రికార్డ్స్పై కన్నేసిన అర్ష్దీప్ సింగ్




సౌతాఫ్రికా గడ్డపై సంచలన ప్రదర్శన కనబరుస్తున్న టీమిండియా స్టార్ పేసర్ అర్ష్దీప్ సింగ్.. ఆల్టైమ్ రికార్డ్పై కన్నేసాడు. సౌతాఫ్రికాతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్లో మూడు మ్యాచ్ల్లో అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేసిన అర్ష్దీప్ సింగ్.. ఇప్పటికే అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు సాధించిన భారత పేసర్గా నిలిచాడు. ఈ క్రమంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాతో పాటు భువన్వేశర్ కుమార్లను అర్ష్దీప్ సింగ్ అర్ష్దీప్ సింగ్ సాధించాడు. తొలి మూడు మ్యాచ్ల్లో రెండు గెలిచిన టీమిండియా.. సిరీస్ విజయంపై కన్నేసింది. శుక్రవారం రాత్రి 8.30 గంటలకు ప్రారంభమయ్యే నాలుగో టీ20లో ఆతిథ్య సౌతాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్లో గెలిస్తే భారత్కు సిరీస్ దక్కనుంది. ఓడితే మాత్రం సమం కానుంది. దాంతో ఈ మ్యాచ్పై సర్వత్రా ఆసక్తినెలకొంది. అయితే చివరి టీ20లో అర్ష్దీప్ సింగ్ 5 వికెట్లు తీస్తే రెండు ఘనతలను తన ఖాతాలో వేసుకోనున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో అర్ష్దీప్ సింగ్ ఇప్పటివరకు 59 మ్యాచ్లు 92 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్గా.. తొలి పేసర్గా కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. 80 మ్యాచ్ల్లో చాహల్ఈ ఫీట్ సాధించాడు. సౌతాఫ్రికాతో చివరి మ్యాచ్లో అర్ష్దీప్ సింగ్ 5 వికెట్లు తీస్తే చాహల్ను అధిగమిస్తాడు. అంతేకాకుండా అంతర్జాతీయ టీ20ల్లో ఒకే క్యాలెండర్ ఇయర్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్గా గుర్తింపుపొందుతాడు. ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్ పేరిట ఉంది. అతను 2022లో 32 మ్యాచ్లు ఆడి 37 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది అర్ష్దీప్ సింగ్ 17 మ్యాచ్లు ఆడి 33 వికెట్లు తీసాడు. సౌతాఫ్రికాతో జరిగే నాలుగో టీ20నే ఈ ఏడాది టీమిండియా ఆఖరి టీ20. ఈ మ్యాచ్లో అర్ష్దీప్ సింగ్ ఐదు వికెట్ల ఘనతను అందుకుంటే భువీ రికార్డును అధిగమిస్తాడు. అర్ష్దీప్ సింగ్ 2022లో 33, 2023లో 26 వికెట్లు తీసాడు.



## నయన ప్రేమకథ అలా మొదలైంది..?

అగ్ర నాయిక నయనతారను ఆమె అభిమానులు లేడీ సూపర్‌స్టార్ అని గర్వంగా పిలుచుకుంటారు. బుల్లితెర ప్రయోక్తగా కెరీర్‌ను మొదలుపెట్టి అగ్ర కథానాయికగా ఎదిగిన ఆమె ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ నేపథ్యంలో 'నయనతార: బీయాండ్ ది ఫెయిరీటేల్' పేరుతో ఆమె విజయవంతమైన సినీ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రూపొందిన డాక్యుమెంటరీ త్వరలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఇందులో ఆమె వ్యక్తిగత, సినీ జర్నీకి సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను పొందుపరిచారు. తమిళ దర్శకుడు విఘ్నేష్ శివన్‌తో నయనతార ప్రేమాయణం, పెళ్లి వరకు సాగిన వారి ప్రయాణాన్ని కూడా ఈ డాక్యుమెంటరీలో వివరించారని తెలిసింది. ఈ సందర్భంగా విఘ్నేష్ శివన్‌తో తాను ప్రేమలో పడిన క్షణాలను నయనతార గుర్తు చేసుకుంది. విఘ్నేష్‌శివన్ దర్శకత్వం వహించిన 'నానుమ్ రౌడీదాన్' (2015) సెట్స్‌లో తొలిసారి వీరిద్దరూ కలుసుకున్నారు. నయనతార మాట్లాడుతూ 'పాండిచ్చేరిలోని ఓ మారుమూల ప్రాంతంలో షూటింగ్ పెట్టారు. విజయ్ సేతుపతి మీద సీన్స్ షూట్ చేస్తున్నారు. అప్పుడే నేను దూరంగా విఘ్నేష్ శివన్‌ను గమనించా. మోముపై చెరగని చిరునవ్వు, సన్నివేశాన్ని వివరించే శైలి, దర్శకుడిగా అతని ప్రత్యేకమైన పనితీరు నన్ను ఆకట్టుకుంది. ఆ క్షణంలోనే అతని ప్రేమలో పడిపోయా' అని నయనతార చెప్పింది. దాదాపు ఏడేళ్ల సుదీర్ఘ ప్రేమాయణం అనంతరం 2022 జూన్ 9న ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ దంపతులు సరోగసీ విధానం ద్వారా ఉయిర్, ఉలగం అనే కవల పిల్లలకు తల్లిదండ్రులయ్యారు.

## గ్లోబల్ రేంజ్ లో సమంత జోరు.!




సిల్వర్ స్క్రీన్ మీద స్పీడు తగ్గించినా.. డిజిటల్‌లో మాత్రం నెవ్వర్ బిఫోర్ రేంజ్‌లో దూసుకుపోతున్నారు స్టార్ హీరోయిన్ సమంత. లేటెస్ట్ వెబ్ సిరీస్‌తో రికార్డులు తిరగరాస్తున్న ఈ బ్యూటీ,రీజినల్ కంటెంట్‌కు ఇంటర్నేషనల్ అప్పీల్ ఉంటుందని మరోసారి ప్రూవ్ చేశారు. కొద్ది రోజులుగా వెండితెర మీద స్పీడు తగ్గించిన సమంత, సెలెక్టివ్ ప్రాజెక్ట్స్‌తో ఆడియన్స్ ముందుకు వస్తున్నారు.సినిమాలతో పాటు డిజిటల్ ప్రాజెక్ట్స్‌లోనూ నటిస్తూ అలరిస్తున్నారు. సమంత లీడ్ రోల్‌లో తెరకెక్కిన యాక్షన్ సిరీస్ సిటాడెల్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది.హాలీవుడ్ యాక్షన్ డ్రామాకు ఇండియన్ వర్షన్‌గా రిలీజ్ అయిన సిటాడెల్ హనీ బన్నీ రికార్డ్ వ్యూస్ సాధిస్తోంది. ప్రజెంట్ వరల్డ్ వైడ్‌గా నెంబర్ వన్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతుంది ఈ షో. దాదాపు 200 దేశాల్లో ఈ షో ట్రెండింగ్‌లో ఉన్నట్టుగా వెల్లడించారు మేకర్స్. పూర్తిగా ఇండియన్ స్టైల్ యాక్షన్, ఎమోషన్స్‌తో తెరకెక్కిన సిటాడెల్‌కు ఈ రేంజ్ రెస్పాన్స్ రావటంతో మేకర్స్ ఫుల్ హ్యాపీగా ఉన్నారు.సిల్వర్ స్క్రీన్ మీద సమంతను మిస్ అవుతున్న ఫ్యాన్స్, డిజిటల్‌లో ఆమె సక్సెస్‌ను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. 1990, 2000 మధ్య కాలంలో జరిగే కథగా తెరకెక్కిన సిటాడెల్ హనీ బన్నీలో సమంత ఏజెంట్ పాత్రలో నటించారు. హాలీవుడ్ మేకర్స్ రుస్సో బ్రదర్స్ నిర్మించిన ఈ షోకు ది ఫ్యామిలీ మ్యాన్ ఫేమ్ రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించారు.

## డిజిటల్ లో దూసుకుపోతున్న రాశీ ఖన్నా.



కెరీర్ స్టార్టింగ్‌లో వరుస విజయాలతో మంచి ఫామ్‌లో కనిపించిన రాశీఖన్నా... ఆ తరువాత తడబడ్డారు. అవకాశాలు తగ్గిపోవటంతో టాలీవుడ్‌ను వదిలి ఇతర ఇండస్ట్రీల వైపు చూస్తున్నారు.అయితే తన కెరీర్ గాడి తప్పడానికి రీజన్ ఏంటన్నది చాలా రోజులు తరువాత రివీల్ చేవారు రాశీ. ఊహలు గుసగుసలాడే సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన రాశీఖన్నా ఆ తరువాత యంగ్ హీరోలతో ఇంట్రస్టింగ్ సినిమాలు చేశారు.బొద్దుగుమ్మ ఇమేజ్ నుంచి బయటపడి గ్లామర్ క్వీన్‌గానూ ఆకట్టుకున్నారు. అంతా ఓకే అనుకుంటున్న టైమ్‌లో సడన్‌గా ఇండస్ట్రీకి దూరమయ్యారు.రీసెంట్ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో వచ్చిన గ్యాప్‌కు కారణమేంటో రివీల్ చేశారు రాశీ. హీరోయిన్‌గా బిజీగా ఉన్న టైమ్‌లో ఒక వ్యక్తితో ప్రేమలో పడ్డానని, అతనితో బ్రేక్ అవ్వటం వల్లే కెరీర్ కష్టాల్లో పడిందన్నారు. డిప్రెషన్‌తో బరువు పెరగటం వల్ల అవకాశాలు తగ్గిపోయాయన్నారు. ప్రజెంట్ అన్నింటి నుంచి కోలుకొని మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నా అన్నారు.ఇప్పుడు ఆశలన్నీ ది సబర్మతి రిపోర్ట్ మీదే పెట్టుకున్నారు రాశీ ఖన్నా. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమాతో మళ్లీ సక్సెస్ ట్రాక్‌లో వస్తానని ఆశపడుతున్నారు. అందుకే ప్రమోషన్స్‌లోనూ చాలా యాక్టివ్‌గా పాల్గొంటున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం టెంపరేచర్ రెయిజ్ చేస్తున్నారు ఈ బ్యూటీ. వరుస ఫొటోషూట్స్‌తో హల్ చేస్తున్న రాశీ, ఇప్పుడు హాట్‌నెస్ ఓవర్ లోడెడ్ అన్న రేంజ్‌లో రెచ్చిపోతున్నారు. మూవీ అప్‌డేట్స్‌తో న్యూస్‌లో కనిపించకపోయినా.. గ్లామర్ అప్‌డేట్స్‌తో మాత్రం గట్టిగానే సందడి చేస్తున్నారు




## దేవర-2పై అనుమానాలొద్దు

ఎన్టీఆర్ 'దేవర' సినిమా థియేటర్ రిలీజ్ 50 రోజులు పూర్తి చేసుకుంది. ఓటీటీ స్ట్రీమింగ్ తర్వాత థియేటర్‌లలో రన్ అయ్యి 50 రోజులు పూర్తి చేసుకున్న 'దేవర' సినిమా అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ.500 కోట్లకు పైగా వసూళ్లు చేసిందని సమాచారం అందుతోంది. టాలీవుడ్ టాప్ చిత్రాల జాబితాలో నిలిచిన 'దేవర' సినిమాకు పార్ట్ 2 అవసరం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. దర్శకుడు కొరటాల శివ, హీరో ఎన్టీఆర్ సైతం అదే ఫీల్ అవుతున్నారేమో అంటూ కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం ఆ ప్రచారంను తిప్పి కొడుతున్నారు. రూ.500 కోట్ల వసూళ్లు సాధించిన సూపర్ హిట్ సినిమాకి సీక్వెల్ చేయకుండా ఎలా వదిలేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**